క్లుప్తంగా

గణనాథుడికి ఎమ్మెల్యే పూజలు



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆలేరురూరల్: ఆలేరు మున్సిపాలిటీలోని పలు వినాయక మండపాల్లో బుధవారం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాలు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీ ఎజాజ్, ఎగ్గిడి శ్రీశైలం, చింతలఫణి శ్రీనివాస్‌రెడ్డి, గంధమల్ల అశోక్, లోకేష్, కూళ్ల నర్సింహులు, సాగర్‌రెడ్డి, పిక్క శ్రీనివాస్, నరేందర్‌రెడ్డి, ముదిగొండ శ్రీకాంత్, బుగ్గ నవీన్, అజయ్, మల్లెల శ్రీకాంత్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండలో కుంభం అనిల్ పూజలు

వలిగొండ : వలిగొండలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక మారెమ్మ వాడలో మారెమ్మ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడి మండపం వద్ద లడ్డూ రూ.లక్షా85 వేలకు వలిగొండకు చెందిన పిట్టల నవీన్ దక్కించుకున్నారు. కార్యక్రమంలో కుంభం విద్యా సాగర్ రెడ్డి, బోళ్ల శ్రీనివాస్, గరిసె రవి, కొకల కిష్టయ్య, మైసోల్ల యాదగిరి పాల్గొన్నారు.

వినాయకుడి లడ్డూ రూ.1,01,111

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలోని పద్మానగర్‌లో శ్రీబుగ్గరామన్నస్వామి యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపం వద్ద బుధవారం లడ్డూ వేలంపాట నిర్వహించారు. జెల్ల రామకృష్ణ రూ.1,01,111లకు లడ్డూ కైవసం చేసుకున్నాడు.

ఆస్పత్రుల్లో వసతులు కల్పించాలి



మౌలిక వసతులు కల్పించాలని కోరుతున్న ధర్మసమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ నరేందర్

భువనగిరి: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో మౌలిక వసతులు కల్పించాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ నల్ల నరేందర్ అన్నారు. ఈమేరకు బుధవారం ఇన్‌చార్జ్ డీఎంహెచ్‌ఓ డాక్టర్ యశోధను కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులు, సిబ్బంది నియామకం చేపట్టాలని కోరారు. పార్టీ కమిటీ సభ్యులు ఏర్పుల గాలయ్య, కొంగరి లింగస్వామి, మస్కు కిరణ్, వెలువర్తి శ్రీకాంత్ ఉన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



చెక్కులు అందజేస్తున్న ఆర్డీఓ శేఖర్‌రెడ్డి

చౌటుప్పల్: చౌటుప్పల్ మున్సిపాలిటీ, మండల పరిధిలోని 71మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఆర్డీఓ శేఖర్‌రెడ్డి బుధవారం స్థానికంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ హరికృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి యోగాసన పోటీలకు ట్రినిటీ విద్యార్థులు

చౌటుప్పల్: పట్టణ కేంద్రంలోని ట్రినిటీ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి యోగాసన పోటీలకు ఎంపికయ్యారు. బుధవారం నల్లగొండలో నిర్వహించిన 5వ లెవల్ యోగాసన స్పోర్ట్స్ జిల్లాస్థాయి పోటీల్లో పాఠశాల నుంచి 37మంది పాల్గొన్నారు. వీరిలో 9మంది విద్యార్థులు సాత్విక్, చరణ్‌సాయి, శ్రీగణేష్, మణిదీప్, మణి ఎంపికయ్యారు. వారికి మెడల్స్, సర్టిఫికెట్లు బహూకరించారు. ఈనెల 28, 29 తేదీల్లో నిజామాబాద్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌లో వీరు పాల్గొననున్నారు. విద్యార్థులను ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కేవీబీ కృష్ణారావు, డైరెక్టర్ ఉజ్జిని మంజుల అభినందించారు. కార్యక్రమంలో యోగా ఉపాధ్యాయులు గోపాల్, కిరణ్, పీఈటీ సుమతి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వృద్ధురాలి మెడలో బంగారు గొలుసు చోరీ

వలిగొండ: వృద్ధురాలి మెడలో బంగారు గొలుసును గుర్తు తెలియని వ్యక్తి చోరీ చేసిన ఘటన వలిగొండ మండల కేంద్రంలోని సాయినగర్ కాలనీలో బుధవారం చోటుచేసుకుంది. స్థానిక సాయినగర్ కాలనీలో నివాసం ఉంటున్న మామిడి అంజమ్మ అనే వృద్ధ మహిళ తన ఇంటి పక్కన ఉన్న బాత్ రూంకు వెళ్లింది. గమనించిన గుర్తు తెలియని వ్యక్తి అంజమ్మ మెడలోని 15 గ్రాముల బంగారు గొలుసును లాక్కెళ్లాడు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు రామన్నపేట సీఐ వెంకటేశ్వర్లు, స్థానిక ఎస్సై యుగేందర్ ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై యుగేందర్ తెలిపారు.

నరికారు.. వదిలేశారు

- చౌటుప్పల్ హైవేపై కోనోకార్పస్ చెట్లను నరికి కొమ్మలు అక్కడే వదిలేసిన సిబ్బంది
- పట్టణవాసులకు ట్రాఫిక్ సమస్య



చౌటుప్పల్‌లోని బస్టాండ్ ఫుట్‌ఓవర్ బ్రిడ్జి వద్ద



బస్‌స్టేషన్ సమీపంలో..



చిన్నకొండూర్ చౌరస్తా వద్ద రోడ్డు పక్కనే వదిలేసిన చెట్ల కొమ్మలు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో త్వరలో అండర్‌పాస్ బ్రిడ్జి పనులు ప్రారంభం కానున్నాయి. ఈక్రమంలో జాతీయ రహదారికి ఇరువైపులా, డివైడర్ మధ్యలో నాటిన కోనోకార్పస్ చెట్లను తొలగింపు ప్రక్రియ 20 రోజుల క్రితం ప్రారంభించారు. అయితే చెట్ల కొమ్మలు, ఆకులు, ఇతర చెత్తను తొలగించకుండా అక్కడే వదిలేశారు. రోజులు గడుస్తున్నా వాటిని తొలగించడం లేదు. దీంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. వెంటనే చెత్త కుప్పలను తొలగించాలని ప్రజలు, వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

పోషకాహారం సద్వినియోగం చేసుకోవాలి

రామన్నపేట: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని రామన్నపేట ఏసీడీపీఓ మీర్జా సమీరా అన్నారు. బుధవారం రామన్నపేట అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన చేయించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు హేమలత, బాలమణి, అనిత, ఏఎన్‌ఎం మంజుల, అంగన్‌వాడీ టీచర్ పుష్ప పాల్గొన్నారు.



అన్నప్రాసన చేయిస్తున్న ఏసీడీపీఓ సమీరా

మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సన్మానం



మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌ను సన్మానిస్తున్న నాయకులు

భువనగిరిటౌన్: వరంగల్ జిల్లాకు వెళ్తూ మార్గమధ్యలో భువనగిరిలోని ఓ హోటల్ వద్ద ఆగిన మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు బుధవారం స్థానిక నాయకులు స్వాగతం పలికారు. భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్ వారిని సత్కరించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, బర్రె జహంగీర్ పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి సంపూర్ణ సహకారం



ప్రమాణస్వీకారం చేస్తున్న నూతన పాలకవర్గం

రామన్నపేట: మండలంలోని ఎన్నారం గ్రామంలో నిర్మించనున్న శ్రీఆంజనేయస్వామి దేవాలయ పునర్నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. బుధవారం స్థానికంగా నిర్వహించిన ఆలయ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దేవాదాయశాఖ అధికారిణి వెంకటలక్ష్మి నూతన పాలకవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షుడిగా ఏనుగు దామోదర్‌రెడ్డి సభ్యులుగా సింగారం నర్సింహ, లొడంగి సురేష్, బండమీది దివ్య, ఈరెల్లి యాదయ్య ప్రమాణంస్వీకారం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మీకాంతరావు, నాయకులు జినుకల ప్రభాకర్, నల్ల భాస్కర్‌రెడ్డి, కక్కిరేణి విజయ్‌కుమార్, బొక్క పురుషోత్తంరెడ్డి, బండమీది సుధాకర్, ఆవనగంటి అంజయ్య పాల్గొన్నారు.

చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి



ప్రమాణస్వీకారం చేస్తున్న చేనేత కార్మిక సంఘం నూతన కార్యవర్గం

భూదాన్‌పోచంపల్లి: చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు అన్నారు. బుధవారం భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలో కార్మిక సంఘం ఆవరణలో ఇటీవల ఎన్నికైన డైరెక్టర్లతో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడు అంకం పాండుతో పాటు ఉపాధ్యక్షుడిగా భారత భూషణ్, ప్రధానకార్యదర్శిగా బొమ్మ హరిశంకర్, సహాయ కార్యదర్శిగా బిట్ల గణేశ్, కోశాధికారిగా రుద్ర సూర్య ప్రకాశ్, డైరెక్టర్లుగా పొట్టబత్తిని వేణు, కటకం శ్యామ్ సుందర్, కూరపాటి భాస్కర్, గుండేటి శివరాజ్, గుండు రాజేశ్వరీ, గుర్రం హేమలతతో ఎన్నికల నిర్వాహణ అధికారులు సీత శ్రీరాములు, అంకం మురళి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం వారిని సన్మానించారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం మాజీ అధ్యక్షురాలు మెరుగు శశికళ, చేనేత టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు భారత లవకుమార్, అర్బన్ బ్యాంకు చైర్మన్ తడక రమేష్, సీత సత్యనారాయణ, పద్మశాలీ మహాజన సంఘం నాయకులు భారత బాల్‌రత్నం, గోలి యాదగిరి, భోగ విష్ణు, కడవేరు వెంకటేశం, చింతకింది రమేష్, గంజి యుగేందర్, సూరెపల్లి రమేష్, ఏలే హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

జంతు సంతాన నిరోధక కేంద్రాన్ని వేరే చోటుకు తరలించాలి



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

భువనగిరి రూరల్: మండలంలోని హన్మాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన జంతు సంతాన నిరోధక కేంద్రాన్ని వేరే చోటుకు తరలించాలని జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు దయ్యాల నర్సింహ అన్నారు. ఈమేరకు బుధవారం గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ హనుమంతు కె.జెండగేను కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కుక్కల ఆపరేషన్ పేరుతో గ్రామాలు, పట్టణాల్లోని కుక్కలను తీసుకువచ్చి ఇక్కడ విడిచిపెట్టడం వల్ల ప్రజలు, జీవాలపై దాడులు చేస్తున్నాయన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో కందుల సురేష్, ఎర్రబోయిన కిష్టయ్య, నాయిని బాలయ్య, మైలారం స్వామి, దుర్గం నర్సింహ, ఎర్రబోయిన అంజయ్య, ముద్దం కొమురయ్య, వెంకటయ్య, రమేష్, మల్లేశ్ ఉన్నారు.

రైలు ఢీకొని యువకుడు మృతి

వలిగొండ: రైలు ఢీకొని యువకుడు మృతిచెందిన సంఘటన వలిగొండ మండలంలోని టేకుల సోమారం సమీపంలోని రైల్వే ట్రాక్ పై బుధవారం చోటుచేసుకుంది. రైల్వే పోలీసుల వివరాల ప్రకారం.. టేకులసోమారానికి చెందిన పిన్నపురాళ్ల సమ్మయ్య (30)కు మతిస్థిమితం సరిగాలేదు. బుధవారం సాయంత్రం రైలు పట్టాలపై తిరుగుతుండగా విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. గమనించిన గాంగ్ మెన్ రైల్వే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడకు చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసు అధికారి రజిత తెలిపారు.

కేంద్రం నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి

- మాజీ మంత్రి విజయరామారావు



రామన్నపేటలో సభ్యత్వాన్ని అందజేస్తున్న మాజీమంత్రి విజయరామారావు

రామన్నపేట: కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని మాజీ మంత్రి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ రామారావు అన్నారు. బుధవారం రామన్నపేట మండల కేంద్రంలో పార్టీ సభ్యత్వ నమోదును ఆయన ప్రారంభించి మాట్లాడారు. కేంద్ర పథకాలను వివరిస్తూ ప్రతి కుటుంబానికి చేర్చాలని తెలిపారు.

రాహుల్‌గాంధీ క్షమాపణ చెప్పాలి

దేశ గౌరవానికి భంగం కలిగే విధంగా మాట్లాడిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రజలకు క్షమాపణ చెప్పాలని మాజీ మంత్రి విజయరామారావు అన్నారు. రామన్నపేటలో విలేకరులతో మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణనపై కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరిని అవలంబిస్తోందని ఆరోపించారు. కార్యక్రమంలో దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, మండల అధ్యక్షుడు పల్లపు దుర్గయ్య, జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ, కమిటీ సభ్యులు బండ మధుకర్ రెడ్డి, వనం అంజయ్య, దావనూరి వెంకటేశం, మిర్యాల రాజ్‌కుమార్, జంగిలి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

‘రీజినల్’ను 40కిలోమీటర్ల దూరంలో నిర్మించాలి



నిర్వాసితులతో కలిసి ఆర్డీఓ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల

- మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్: రీజినల్ రింగ్ రోడ్డును ఔటర్ రింగ్ రోడ్డుకు నలభై కిలోమీటర్ల దూరంలో ఏర్పాటు చేయాలని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ట్రిపుల్‌ఆర్ నిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం నిర్వాసితులతో కలిసి ఆర్డీఓ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిబంధనల ప్రకారం ఔటర్ నుంచి 40కిలోమీటర్ల దూరం ఉండాల్సి ఉన్నా కేవలం 28కిలోమీటర్లకు మాత్రమే పరిమితం చేశారన్నారు. శివన్నగూడ ప్రాజెక్టు బాధితులకు ఐదు రెట్ల పరిహారం చెల్లించాలని అప్పట్లో ధర్నా చేసిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ట్రిపుల్‌ఆర్ బాధితులకు సైతం అదే మాదిరిగా పరిహారం ఇప్పించాలన్నారు. నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని తెలిపారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బూర్గు కృష్ణారెడ్డి, మండల, పట్టణ కార్యదర్శులు సైదులు, నర్సింహ, సీపీఎం మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ లక్ష్మణ్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సేవా పక్వాడా కార్యక్రమాలను జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న మరళీధర్‌గౌడ్

భువనగిరి: ప్రధాని నరేంద్రమోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించే సేవా పక్వాడా కార్యక్రమాలను జయప్రదం చేయాలని సేవా పక్షం కన్వీనర్ తుమ్మల మురళీధర్‌గౌడ్ అన్నారు. బుధవారం భువనగిరి పట్టణంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో బీజేపీ యువమోర్చా ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు సేవా పక్వాడా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 19న భువనగిరి పట్టణంలోని శ్రీ గాయత్రి బాలికల జూనియర్ కళాశాలలో రక్తదాన శిబిరం ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు పట్నం కపిల్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం, సేవా పక్షం పాయింట్ కన్వీనర్ లక్ష్మీనారాయణగౌడ్, బట్టు క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

నిజాం నవాబును తరిమికొట్టింది కమ్యూనిస్టులే



మాట్లాడుతున్న శ్రీరాములు

వలిగొండ: సాయుధ పోరాట సమయంలో నిజాం నవాబును తరిమికొట్టింది కమ్యూనిస్టులేనని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. వలిగొండ మండలంలోని వేములకొండలో మంగళవారం రాత్రి నిర్వహించిన తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రాంతంలో ప్రజలను నవాబులు వెట్టి చాకిరి చేయిస్తూ మహిళలపై అఘాయిత్యాలు చేసేవారని వారి అకృత్యాలకు రావి నారాయణ రెడ్డి, బద్దం ఎల్లారెడ్డి ఎదురు తిరిగి తరిమికొట్టారన్నారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులను గంగుల కృష్ణారెడ్డి, తాతయ్య, బండారపు అంజయ్య, కోమటిరెడ్డి అండాలు, లక్ష్మమ్మలను సన్మానించారు. కార్యక్రమంలో యానాల దామోదర్ రెడ్డి, పులిపలుపుల ఆనందం, బోడ సుదర్శన్, ఉప్పల ముత్యాలు, కల్లం కృష్ణ, పోలపాక యాదయ్య, ఎలగందుల అంజయ్య, చలిగంజి వీరస్వామి,ఎల్లంకి మహేష్, మారుపాక వెంకటేష్, ఉట్కూరి నరసింహ, కల్లపల్లి మహేందర్, సుద్దాల సాయికుమార్ పాల్గొన్నారు.

గ్రంథాలయం తనిఖీ

గుండాల: మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని ఎంపీడీఓ దేవిక బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించారు. ప్రతిరోజు గ్రంథాలయానికి ఎంత మంది వస్తున్నారని గ్రంథపాలకుడు పల్లెర్ల యాదయ్యను అడిగి తెలుసుకున్నారు.

ఆర్థికసాయం అందజేత

చౌటుప్పల్ రూరల్: మండలంలోని జైకేసారం, ఎనగంటితండా గ్రామాల్లో అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న కాంగ్రెస్ కార్యకర్తలకు, అదేవిధంగా మృతిచెందిన వారి బాధిత కుటుంబాలకు బుధవారం రాజీవ్ స్మారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. జైకేసారం గ్రామానికి చెందిన అంతటి చంద్రయ్యకు రూ.15వేలు, ఎనగంటి తండాకు చెందిన కరంటోతు శంకర్‌నాయక్‌కు రూ.15వేలు అందించారు. కార్యక్రమంలో రాజీవ్ స్మారక ఫౌండేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నల్ల నర్సింహ, ప్రధాన కార్యదర్శి ఎండీ ఖయ్యూం, నాయకులు నీలు నాయక్, జీండ్రు అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ కోర్పూరి సైదులు, ఢిల్లీ శేఖర్‌రెడ్డి, బండమీది యాదగిరి, మాదగోని శేఖర్ పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి

చౌటుప్పల్: పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి అన్నారు. స్వచ్ఛతా హీ సేవా-2024లో భాగంగా బుధవారం చౌటుప్పల్‌లోని ప్రతిభ ఒకేషనల్ కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిశుభ్రత మనందరి బాధ్యత అని అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ తాడూరి శిరీషపరమేష్, కళాశాల ప్రిన్సిపాల్ సిలివేరు ధనలక్ష్మి, ప్రిన్సిపాల్ సిలివేరు శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది రేణుకుమార్, మహేష్, రాజేందర్, లింగయ్య, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల స్థాయి క్రీడాపోటీలు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం మండల స్థాయి స్కూల్ గేమ్స్ నిర్వహించనున్నట్లు ఎంఈఓ శ్రీధర్, హెచ్‌ఎం మహదేవరెడ్డి బుధవారం తెలిపారు. అండర్-14, అండర్-17కు సంబంధించి కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. క్రీడాకారులు బర్త్ సర్టిఫికెట్, బోనఫైడ్, ఆధార్ కార్డుతో హాజరు కావాలని, వివరాలకు 9948414871, 8886861128లను సంప్రదించాలని కోరారు.

20, 21న ఎంపిక క్రీడాపోటీలు

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ నెల 20, 21వ తేదీల్లో మండల స్థాయి ఎంపిక క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి తెలిపారు. బుధవారం భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలోని జెడ్పీహైస్కూల్‌లో మండలంలోని ఫిజికల్ డైరెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 20న బాలికలకు అండర్-14, అండర్-17 విభాగాల్లో, 21న బాలురకు అండర్-14, అండర్-17 విభాగాలలో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, అథ్లెటిక్స్‌లో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో హెచ్‌ఎం రాజారెడ్డి, పీడీలు సత్యవతి, బి. వెంకటేశ్వర్లు, వెంకటరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సర్వేల్ గురుకుల పాఠశాలలో..

సంస్థాన్ నారాయణపురం: సర్వేల్ గురుకుల పాఠశాలలో ఈ నెల 20, 21 తేదీల్లో మండల స్థాయి క్రీడాపోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈఓ నాగవర్ధన్ రెడ్డి బుధవారం తెలిపారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

వీఓపై బహిరంగ విచారణ



విచారణ నిర్వహిస్తున్న ఏపీఎం అంజయ్య

గుండాల: మండలంలోని సుద్దాల గ్రామ సంఘ బంధంలో వీఓగా పని చేస్తున్న పాములపర్తి మంజుల అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ మహిళా సంఘాల సభ్యులు ఈ నెల 16న డీఆర్‌డీఓకు ఫిర్యాదు చేశారు. వారి ఆదేశాల మేరకు బుధవారం వెలుగు సిబ్బంది గ్రామంలో బహిరంగ విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులు మాట్లాడుతూ.. వీఓ మహిళా సంఘాల సభ్యులకు బ్యాంకులో రుణాలు ఇప్పించేందుకు ఒక్కో సంఘం నుంచి రూ.1500, రికార్డులను రాసేందుకు రూ.300 నుంచి రూ.500 తీసుకుంటుందని చెప్పారు. గ్రామంలో సుమారుగా 50 సంఘాలు ఉన్నాయని, రెండు సంఘ బంధాలుగా విభజించే వరకు స్త్రీ నిధి డబ్బులు చెల్లించబోమని మహిళలు పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఎర్కల లక్ష్మి పాఠశాలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమాచారం ఇవ్వడం లేదన్నారు. పాఠశాలల అభివృద్ధి కోసం వచ్చిన కాంట్రాక్ట్ పనులు ప్రైవేట్ వ్యక్తికి ఇచ్చి కమిషన్ తీసుకుంటుందని ఆరోపించారు. కార్యక్రమంలో బీసు లక్ష్మి, పిచ్చమ్మ, పద్మ, ఉష, మంగమ్మ, ఉమ, మంజుల, సుజాత, రేణుక, అరుణ, సులోచన, పున్నమ్మ, రేణుక, ప్రత్యూషతో పాటు ఏపీఎం అంజయ్య, వెలుగు సీసీలు భాస్కర్, కొమురయ్య, బాలనారి, గీత తదితరులున్నారు.

జిల్లా స్థాయి జూడో పోటీలు ప్రారంభం

మోత్కూరు: మున్సిపల్ కేంద్రంలోని సాయిచైతన్య హైస్కూల్‌లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లా స్థాయి జూడో పోటీలను మోత్కూరు ఎస్‌ఐ నాగరాజు బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా సెక్రెటరీ బాలకృష్ణ, స్కూల్ కాంప్లెక్స్ నోడల్ ఆఫీసర్ గోపాల్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్‌రెడ్డి, ఎస్‌జీఎఫ్ జిల్లా జాయింట్ సెక్రెటరీ అన్నెపు వెంకట్, విజయలక్ష్మి, కోచ్‌లు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

→ తెలుగు ఉపాధ్యాయ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

వలిగొండ: మండలంలోని లోతుకుంట మోడల్ పాఠశాలలో ఖాళీగా ఉన్న తెలుగు ఉపాధ్యాయ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రైస్ ఉన్నీసా బేగం బుధవారం తెలిపారు. ఈనెల 21వ తేదీ లోపు పాఠశాలలో సంప్రదించాలని పేర్కొన్నారు.

→ సింగిల్ విండో గోదాం షాపింగ్ కాంప్లెక్స్ నేడు ప్రారంభం

మోత్కూరు: మోత్కూరు మండల కేంద్రంలో రూ.65 లక్షలతో నిర్మించిన నాగార్జున రైతు సేవా సహకార సంఘం (సింగిల్‌విండో గోదాం) షాపింగ్ కాంప్లెక్స్‌ను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ గురువారం ప్రారంభించనున్నారు. కార్యక్రమానికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి హాజరుకానున్నారు.

→ బీజేపీ నేతల ఫ్లెక్సీలు దహనం

భువనగిరిటౌన్: లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి రవనీత్ సింగ్ బిట్టు, బీజేపీ నేత తర్వీందర్ సింగ్ మార్వా ఫ్లెక్సీలను బుధవారం భువనగిరిలోని బాబు జగ్జీవన్‌రాం చౌరస్తా వద్ద ఎన్‌ఎస్‌యూఐ ఆధ్వర్యంలో దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు ఏడుమేకల దుర్గాప్రసాద్, కొండొజు సాయి, ఉగ్గి ప్రసాద్, ఎండీ సద్దాం, సిరికొండ తేజ, కొండోజు రోహిత్, నవీన్, ఎండీ అసన్, ఆరిఫ్, అబ్దుల్ పాల్గొన్నారు.

→ వడపర్తి చెరువుకు గోదావరి నీరు అందించాలి

భువనగిరి రూరల్: మండలంలోని వడపర్తి గ్రామ పరిధిలో గల ఆగా చెరువులోకి కొండాపోచ్చమ్మ రిజర్వాయర్ ద్వారా గోదావరి నీళ్లు అందించాలని సీపీఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ కోరారు. ఈమేరకు బుధవారం నీటి పారుదల శాఖ డీఈకి వినతిపత్రం సమర్పించారు. వారిలో వడపర్తి మాజీ ఉపసర్పంచ్, సీపీఎం మండల కమిటీ సభ్యుడు పాండాల మైసయ్య, రైతులు వెంకటేశం, మల్లేశం, సుదర్శన్, రాజు, ప్రవీణ్, శ్రీశైలం, నర్సింహ, ముత్తయ్య ఉన్నారు.

→ ప్రీ ప్రైమరీ స్కూల్‌గా ఎంపిక

ఆత్మకూరు(ఎం): మోత్కూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు కింద నాలుగు మండలాల పరిధిలో 12 అంగన్‌వాడీ కేంద్రాలు ప్రీ ప్రైమరీ స్కూళ్లుగా ఎంపికై నట్లు మోత్కూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ జ్యోత్స్న బుధవారం తెలిపారు. మోత్కూరు మండలంలోని దాచారం, పాటిమట్ల, ఆత్మకూరు(ఎం) మండలంలోని సింగారం, రహీంఖాన్‌పేట-1, తుక్కాపురం, గుండాల మండలంలో మరిపడిగ, సీతారాంపురం, పెద్ద పడిశాల, బండకొత్తపల్లి, టి. షాపురం, అడ్డగూడూరు మండలంలోని చౌళ్ల రామారం, లక్ష్మీదేవికాల్వ అంగన్‌వాడీ కేంద్రాలు ఎంపికై నట్లు పేర్కొన్నారు.

→ క్రీడాదుస్తుల అందజేత

ఆత్మకూరు(ఎం): మండలంలోని పల్లెర్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు రూ. 20వేలతో సమకూర్చిన 35 జతల క్రీడా దుస్తులను ఎంపీడీఓ రాములునాయక్ బుధవారం విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో పీఈటీ జెట్ట రవీందర్, ఉపాధ్యాయులు వెంకటనర్సయ్య, విజయ్‌కుమార్‌రెడ్డి, షమీమ్, త్యాగరాజు, నాగమల్లు, విజయ పాల్గొన్నారు.

→ అక్రమ నిర్మాణాలు కూల్చివేయాలి

మోత్కూరు: మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని పెద్ద చెరువులో అక్రమ నిర్మాణాలు కూల్చివేయాలని, మెయిన్ రోడ్డు విస్తరణలో సమస్యలను పరిష్కరించాలని విద్యార్థుల రాజకీయ పార్టీ నాయకులు కోరారు. ఈమేరకు బుధవారం మోత్కూరుకు వచ్చిన అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్‌కు వినతిపత్రం అందజేశారు. వారిలో విద్యార్థుల రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల నరేష్, జిల్లా కార్యదర్శి పంజాల శ్రీను, ముదిరాజ్ సంఘం యువ నాయకులు కోమటి జనార్దన్ ఉన్నారు.